# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: **: Praja Shakti**

*Date : August 09th, 2019*



# త్వరలో గోల్డ్‌మెడల్ 'ఫ్యాన్లు'

- 40% ఆదాయ వృద్ధి లక్ష్యం
- ఆ కంపెనీ డైరెక్టర్ల వెల్లడి

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

విద్యుత్ ఉపకరణాల తయారీదారు గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ త్వరలో ఫ్యాన్ల తయారీ విభాగంలోకి రానున్నట్లు ప్రకటించింది. 1979లో విజయవాడ కేంద్రంగా కార్యకలాపాలు ప్రారంభించిన తమ కంపెనీ రూ.125 కోట్లతో హైదరాబాద్ పరిసరాల్లో ఫ్యాన్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ కంపెనీ డైరెక్టర్లు ప్రవీణ్ జైన్, కిషన్ జైన్, బిషన్ జైన్ మాట్లాడుతూ ప్రస్తుతం వైర్లు, స్విచెస్, హోమ్ ఆటోమేషన్, ఎల్ఈడి బల్బులు తదితర ఉత్పత్తుల తయారీకి విజయవాడ, రాజస్థాన్‌లోని భివాడి, ముంబయిలో ఒక్కోటి చొప్పున మూడు ప్లాంట్లున్నాయని తెలిపారు. మరో ఏడాదిలో తమ ఫ్యాన్ల తయారీ ప్లాంట్ అందుబాటులోకి రావొచ్చన్నారు. గత మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 40 శాతం వృద్ధితో రూ.1400 కోట్ల టర్నోవర్ నమోదు చేశామన్నారు. 2019-20లో రూ.2,000 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే మూడేళ్లలో 40-50 శాతం వృద్ధి అంచనా వేస్తున్నామన్నారు. ఫ్యాన్ల తర్వాత గీజర్ల ఉత్పత్తిలోకి రావాలని భావిస్తున్నామన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు వచ్చే యోచనలో ఉన్నామన్నారు. తమ మొత్తం రెవెన్యూలో 60 శాతం స్విచ్చులు, 15 శాతం ఎల్ఈడి, 15 శాతం వైర్లు, కేబుళ్లు, మిగిలిన 10 శాతం ఇతర ఉత్పత్తుల నుంచి సమకూరుతుందన్నారు. ఇప్పటి వరకు ప్రీమియం స్విచ్చులను మాత్రమే విక్రయించామని, ఇటీవలే ఎకనమీ స్విచ్చులను అందుబాటులోకి తెచ్చామన్నారు. వీటి వల్ల తమ రెవెన్యూలో పెరుగుదల చోటు చేసుకుందన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్లు ప్రవీణ్ జైన్, కిషన్ జైన్, బిషన్ జైన్.

Fri, 09 August 2019
epaper.prajasakti.com/c/42302586